స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

నల్లబెల్లి, సెప్టెంబర్ 27: నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డులు, నేరాల వివరాలు, స్టాఫ్ కిట్లను పరిశీలించారు. పోలీసులకు పరేడ్ నిర్వహించారు. రోజూ పరేడ్‌తోపాటు యోగా, వాకింగ్, వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సాయిరమణ, ఎస్సై ప్రశాంత్‌బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

వరంగల్, సెప్టెంబర్ 27: భద్రకాళీ ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 13 వరకు జరిగే నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆలయ బాధ్యులు ఆహ్వానం అందించారు. శుక్రవారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి నేతృత్వంలో ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకుడు శేషు హైదరాబాద్‌లో సీఎంను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

కరీమాబాద్, సెప్టెంబర్ 27: రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మరణించాడు. తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న విజయేందర్(32) విధులు ముగించుకుని గురువారం అర్ధరాత్రి శంభునిపేటలోని తన ఇంటికి బైక్‌పై వస్తున్నాడు. టైర్ పగిలిపోవడంతో మామునూరులో ఆగి ఉన్న కర్ర లోడ్ ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన అతడిని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు స్థానికులు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

గీసుగొండ, సెప్టెంబర్ 27: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని హైస్కూల్ హెచ్ఎం పట్టాభి అన్నారు. గీసుగొండ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రామీణ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో విద్యార్థుల్లో దేహదారుఢ్యం, సమయస్ఫూర్తి పెంపొందుతుందన్నారు. అనంతరం ధర్మారం హైస్కూల్ పీడీ వజ్ర ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించి, ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో పీఈటీలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, హేమలత, రతన్ సింగ్, శ్రీధర్ పాల్గొన్నారు.

దొంగ పట్టివేత

నర్సంపేట, సెప్టెంబర్ 27: నర్సంపేటలో పలు ఇండ్లలో దొంగతనానికి యత్నించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నర్సంపేటలో రాత్రి సమయంలో ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. గురువారం అర్ధరాత్రి కూడా మల్లంపల్లి రోడ్డులోని ఎస్‌బీఐ పక్కన ఉన్న వీధిలో దొంగతనానికి యత్నిస్తుండగా, స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

బీహార్ యువకులకు హెచ్చరిక

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 27: వరంగల్ సెంట్రల్ జైలు పెట్రోల్ బంక్‌లో ఉన్న పంచర్ షాపులో ఇద్దరు బీహార్ యువకులకు పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. వీరు రోజూ వాహనదారులపై వ్యవహరిస్తున్న తీరుపై సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మట్టెవాడ సీఐ తుమ్మ గోపి స్పందించి శుక్రవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. వీరు గంజాయి మత్తులో ఉంటూ వాహనదారులపై అమర్యాదగా వ్యవరించడం, బీహార్ నుంచి వచ్చామని చెబుతూ హిందీలో దూషించడంపై సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్టు చేశారు. వివరించారు. దీంతో సీఐ వారికి వార్నింగ్ ఇచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
CHANGE OF NAME
★ I, PAPANI ANUSHA (New Name), previously called POGU PADMAVATHI (Old Name), and R/o H.No. 7-84, Athmakur Vill and Mdl, Hanumakonda Dist-506342. T.G., India and solemnly declare.
NTW-326339
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

భార్య గొంతు కోసిన భర్త

వర్ధన్నపేట, సెప్టెంబర్ 27: భార్య గొంతు కోసిన ఘటన మండలకేంద్రంలో శుక్రవారం జరిగింది. పోలీసులు, బాధితురాలి తల్లి బొజ్జ వీరలక్ష్మి కథనం ప్రకారం.. వర్ధన్నపేటకు చెందిన బొజ్జ వీరలక్ష్మి, వీరస్వామి దంపతుల మూడో కూతురు కవిత(45)ను చిల్పూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన చొప్పరి రవికి ఇచ్చి 30 ఏళ్ల క్రితం వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కుమారులు ఉండగా, వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. రవి(48) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా రవి చెడు వ్యవసనాలకు బానిసై భార్యతో తరచూ గొడవ పడుతున్నాడు. కవిత 26న తన తల్లిగారింటికి వచ్చింది. అదేరోజు సాయంత్రం రవి అత్తగారింటికి వచ్చి కవితను తనతో పంపించాలని కోరాడు. వారు ఉదయం పంపిస్తామని సర్దిచెప్పారు. రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా రవి అర్ధరాత్రి లేచి తాను వెంట తెచ్చుకున్న ఇనుపరాడ్‌తో దాడి చేసి కత్తితో కవిత గొంతులో బలంగా పొడిచాడు. బాధితురాలు అరవడంతో తల్లిదండ్రులు లేచి అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని కూడా గాయపరిచాడు. చుట్టుపక్కల వారు రావడంతో రవి పరారయ్యాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కవిత, వీరస్వామిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. వీరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

కరీమాబాద్: సీపీకి ఆల్బమ్ అందజేస్తున్న సభ్యులు

ఉత్సవాలకు బందోబస్తు కల్పించాలి

కరీమాబాద్, సెప్టెంబర్ 27: ఉర్సు రంగలీలా మైదానంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు భారీ బందోబస్తు కల్పించాలని ఉర్సు రంగలీలా మైదానం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను కలిసి ఆల్బమ్ అందజేశారు.

రంగశాయిపేటలో ఏర్పాట్లు

రంగశాయిపేటలోని మహంకాళిగుడి ఆవరణలో రావణవధకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ తెలిపారు. రంగశాయిపేటలో ఏర్పాటు చేసి దసరా ఉత్సవ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామన్నారు.

జంతు సంరక్షణపై అవగాహన ఉండాలి

సంగెం/నెక్కొండ/పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 27: జంతు సంరక్షణపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ వి.రాజు అన్నారు. సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు రేబిస్ వ్యాధి వల్ల కలిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. కుక్క కాటు వల్ల రేబిస్ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా సంగెం పశువైద్యశాలలో ఉచితంగా యాంటి రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పెంపుడు కుక్కలు ఉన్న వారు ఉదయం 10 గంటలకు వైద్యశాలకు వచ్చి టీకాలు ఇప్పించుకోవాలని సూచించారు. నేడు నెక్కొండలోని పశువైద్యశాలలో ఉచితంగా రేబిస్ టీకాలు ఇవ్వనున్నట్లు పశువైద్యాధికారి మమత తెలిపారు. అలాగే, జిల్లాలోని పశువైద్యశాలల్లో ఉచితంగా కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా టీకాలు వేస్తారని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి తెలిపారు.

మాట్లాడుతున్న తూళ్ల కుమారస్వామి, బీఆర్ఎస్ నేతలు

'పార్టీ కార్యాలయంగా క్యాంపు ఆఫీస్'

వర్ధన్నపేట, సెప్టెంబర్ 27: ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు నిర్వహించాల్సిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కాంగ్రెస్ నేతలు పార్టీ కార్యాలయంగా మార్చారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి విమర్శించారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రజాధనంతో నిర్మించిన క్యాంపు కార్యాలయంలో అధికార కాంగ్రెస్ నాయకులు పార్టీకి సంబంధించిన ప్రెస్‌మీట్లు, ప్రైవేటు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఎమ్మెల్యే మాటలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఏరుకొండ వేణుగోపాల్, పిట్టల రాజు, పొట్లపల్లి కృష్ణ, గోనె అనిల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపీడీవో

ప్లాస్టిక్ నిషేధంపై ముందడుగు వేయాలి

నెక్కొండ, సెప్టెంబర్ 27: ప్లాస్టిక్ నిషేధం దిశగా మహిళలు ముందడుగు వేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం భారతి మండల సమాఖ్య అధ్యక్షుడు మార్త లావణ్య అధ్యక్షతన సంఘం వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రెడ్డి మాట్లాడుతూ మండల సమాఖ్య ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 5,13,884 లాభాలు ఆర్జించిందని, ఆదాయం మరింత పెంచుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. ఎంపీడీవో దయాకర్ మాట్లాడుతూ మహిళలు గ్రామాల పరిశుభ్రతకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు రవీందర్, ఏకాంబరం, మాణిక్యం, వెంకట్, శారద, ఎంఎస్ఏ శ్వేత, ఎంఎస్ ఓబీ నాగరాణి, పద్మ, అనిత, సునీత, వీవోఏలు ఏకాంబ్రం, అనిత, సతీశ్ పాల్గొన్నారు.

ఎంఈవోలకు వడుప్సా నేతల సన్మానం

మట్టెవాడ, సెప్టెంబర్, 26: ఇటీవల బాధ్యతలు చేపట్టిన వరంగల్, ఖిలావరంగల్ ఎంఈవోలు గంప అశోక్‌కుమార్, వి.ప్రసాద్‌ను వడుప్సా వరంగల్ జోన్ కమిటీ నేతలు వరంగల్ ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో వడుప్సా జోన్ అధ్యక్షుడు కూచన క్రాంతికుమార్, (ట్రస్మా) జిల్లా కోశాధికారి శ్రీరాగూర్ జ్ఞానేశ్వర్‌సింగ్, ట్రస్మా జిల్లా సలహాదారులు పొన్నోజు చక్రపాణి, వడుప్సా వరంగల్‌జోన్ కార్యదర్శి వేల్పుగొండ శ్రీనివాస్, కోశాధికారి కూరపాటి మోహన్, జోన్ సలహాదారులు కొడిమెల రవి, వడుప్సా వరంగల్ జోన్ ప్రతినిధులు నందాల చందర్‌బాబు, నర్సింహమూర్తి, పిట్టల సురేశ్, కూచన విశ్వేశ్వర్, కనుకుంట్ల వేణుగోపాల్, అనిల్ పాల్గొన్నారు.

ఎంఈవోలను సన్మానిస్తున్న వడుప్సా నేతలు

కొత్తవాడలో లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఈగ మల్లేశం

కొత్తవాడలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిలో పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, పద్మశాలీ సంఘం ప్రతినిధులు

ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి

- విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించిన నాయకులు, ప్రజాప్రతినిధులు
- ఆయన అందరికీ ఆదర్శప్రాయుడు
- అఖిల భారత పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు ఈగ మల్లేశం

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 27: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ నాయకుడైన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా వరంగల్ గోపాలస్వామి గుడి జంక్షన్‌లోని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి అఖిల భారత పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు ఈగ మల్లేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. స్వాతంత్రోద్యంలో నిరంకుశ, నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొని, ఇతరులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాగే, కొండా లక్ష్మణ్ బాపూజీకి గోపాలస్వామి గుడి జంక్షన్‌లో కలెక్టర్ సత్య శారద నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, దిడ్డి కుమారస్వామి, తెలంగాణ పద్మశాలీలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్, యెలగం సత్యనారాయణ, గోరంటల రాజు, కుసుమ సతీశ్, కొలిపాక మదనయ్య పాల్గొన్నారు. హంటర్‌రోడ్డులోని జానపద గిరిజన విజ్ఞానపీఠం వరంగల్ ప్రాంగణంలో ఆచార్య బాబురావు అధ్యక్షతన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. కొత్తవాడలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు.

లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకం

కాశీబుగ్గ/వర్ధన్నపేట/సంగెం/గీసుగొండ/నర్సంపేట/కరీమాబాద్: ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు నాయకులు అన్నారు. కాశీబుగ్గ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వర్ధన్నపేటలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్‌చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి కౌన్సిలర్లతో కలిసి లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు. సంగెంతోపాటు గ్రామ పంచాయతీల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. గీసుగొండ మండలంతోపాటు గ్రేటర్ వరంగల్ 15, 16వ డివిజన్లలో లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పద్మశాలీ సంఘం జిల్లా నాయకుడు కిష్టయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. నర్సంపేట పట్టణంలోని పద్మశాలీ సేవా సంఘం కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కరీమాబాద్ అండర్ రైల్వేగేట్‌తోపాటు మామునూరులోని 4వ బెటాలియన్‌లో వేడుకలు జరిగాయి. బెటాలియన్‌లో కమాండెంట్ రాంప్రకాశ్ లక్ష్మణ్, మామునూరులోని పీటీసీలో ప్రిన్సిపాల్ పూజ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉచిత బస్సు సౌకర్యాన్ని వియోగించుకోవాలి

- ప్రజలు పాకాలను సందర్శించాలి
- పర్యాటక ప్రాంతాలను సందర్శించి విజ్ఞానం పెంచుకోవాలి
- యువత టూరిజం క్లబ్‌లో భాగస్వాములు కావాలి
- వరంగల్ ఎంపీ కడియం కావ్య

గీసుగొండ, సెప్టెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొని దసరా సెలవుల్లో విద్యార్థులు, మహిళలు పర్యాటక ప్రాంతాలను సందర్శించి విజ్ఞానం పెంచుకోవాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను గంగదేవిపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి చిత్రపటానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ సత్య శారదతో కలిసి కావ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత ఎంపీ మాట్లాడుతూ టూరిజం క్లబ్‌లో రాష్ట్రంలోనే వరంగల్ రెండో స్థానంలో నిలిచిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 41 పర్యాటక ప్రాంతాలు ఉన్నట్లు చెప్పారు. యువత టూరిజం క్లబ్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గంగదేవిపల్లి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ విహార యాత్ర కోసం పాకాలకు వెళ్లాలని, అక్కడ పావురాలు ఆకుపచ్చ రంగులో ఉంటాయన్నారు. అనంతరం జీపీ మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఈవో జ్ఞానేశ్వర్, పర్యాట శాఖ అధికారి శివాజీ, మండల ప్రత్యేక అధికారి సురేశ్, డీఎల్పీవో వేదవతి, తహసీల్దార్ రీయాజుద్దీన్, ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో ప్రభాకర్, శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి, ఎంపీవో సురేశ్, ఏపీవో చంద్రకాంత్ పాల్గొన్నారు. కాగా, వేడుకకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆలస్యంగా రావడంతో కార్యక్రమాన్ని ఎంపీ కావ్య కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. రెండు గంటలు ఆలస్యంగా రావడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

భిలావరంగల్: శిల్పాలను వీక్షిస్తున్న ఎంపీ కావ్య, కలెక్టర్ సత్య శారద

ఓరుగల్లులో అనేక పర్యాటక ప్రాంతాలు

భిలావరంగల్: చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఓరుగల్లులో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవంలో భాగంగా శుక్రవారం భిలావరంగల్‌లోని ఖుష్‌మహల్ ప్రాంగణం నుంచి కీర్తి తోరణాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోటలోని శిల్పాలను వీక్షించారు. కాకతీయుల సామ్రాజ్యంలో నిర్మించిన ఆలయాలు, గొలుసుకట్టు చెరువులకు పూర్తిస్థాయి గుర్తింపు లభించడం లేదన్నారు. కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో పర్యాటక రంగం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీటీవో శివాజీ, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఈవో జ్ఞానేశ్వర్, రాష్ట్ర పురావస్తు శాఖ ఏడీ మల్లూనాయక్, భిలావరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య, బైరబోయిన శివాజీ పాల్గొన్నారు. అలాగే, ములుగు కలెక్టర్ ఆదేశాల మేరకు 80 మంది విద్యార్థులు భిల్లాను సందర్శించారు.

గీసుగొండ: జీపీ మల్టీపర్పస్ వర్కర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే..

గిర్మాజీపేట: తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే అని, వారిని జాగ్రత్తగా చూసుకోకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సత్య శారద హెచ్చరించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో భాగంగా వరంగల్‌చౌరస్తా నుంచి పోచమ్మమైదాన్ సర్కిల్ వరకు నిర్వహించిన వాక్‌థాన్ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 27: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నర్సంపేట డివిజనల్ ఫైర్ ఆఫీసర్ రాజేంద్రం సూచించారు. మహేశ్వరం శివారు శివానీ పబ్లిక్ స్కూల్ (గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్)లో శుక్రవారం 'అగ్ని ప్రమాదాలు–నివారణ'పై మాక్‌డ్రిల్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

జిల్లాస్థాయి పాపులేషన్ ఎడ్యుకేషన్ రోల్ ప్లే పోటీలు

కరీమాబాద్, సెప్టెంబర్ 27: జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శుక్రవారం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి పాపులేషన్ ఎడ్యుకేషన్ రోల్ ప్లే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ్ మాట్లాడుతూ తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నెక్కొండ ప్రథమ బహుమతి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల దుగ్గొండి ద్వితీయ బహుమతి, శంభునిపేట ప్రభుత్వ పాఠశాల తృతీయ బహుమతి గెలుపొందాయన్నారు.

పండ్ల వ్యాపారులు మార్కెట్ ఫీజు చెల్లించాలి

కాశీబుగ్గ, సెప్టెంబర్ 27: లక్ష్మీపురంలోని పండ్ల మార్కెట్ వ్యాపారులు సకాలంలో మార్కెట్ ఫీజు చెల్లించాలని కార్యదర్శి పోలెపాక నిర్మల కోరారు. మార్కెట్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం పండ్ల వ్యాపారులతో సమీక్షించారు. పండ్ల వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు.

'గన్నీ సంచులకు రూ. 50 చెల్లించాలి'

కాశీబుగ్గ, సెప్టెంబర్ 27: మార్కెట్‌కు వ్యవసాయ ఉత్పత్తులు తీసుకొచ్చే రైతులకు గన్నీ సంచికి రూ. 50 చొప్పున చెల్లించేలా మార్కెట్ బైలా అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కార్యదర్శి నిర్మలకు వినతిపత్రం అందజేశారు.

ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణ

కాశీబుగ్గ, సెప్టెంబర్ 27: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాల అధ్యాపకులు దత్తత గ్రామమైన కొత్తపేటలోని పంట పొలాలను శుక్రవారం సందర్శించారు. కలుపు యాజమాన్యంపై రైతులకు శిక్షణ ఇచ్చారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27: విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని ఎస్సై రాజేశ్‌రెడ్డి సూచించారు. జల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రెండు మండలాల 68వ జోనల్‌స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు.

వ్యర్థాలు వెళ్తున్న కాల్వను పరిశీలిస్తున్న అధికారులు

మంచినీళ్ల చెరువు పరిశీలన

రాయపర్తి, సెప్టెంబర్ 27: మండలకేంద్రంలోని మంచినీళ్ల చెరువును నీటిపారుదల శాఖ పాలకుర్తి ఈఈ రమేశ్‌బాబు, డీఈ కిరణ్‌కుమార్, ఏఈ నందకిశోర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంచినీళ్ల చెరువులో హెచరీస్ నుంచి వ్యర్థాలు, రసాయనాలు కలుస్తున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తమ పరిశీలనలో గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో జిల్లా ఉన్నతాధికారులకు అందించనున్నట్లు వారు వివరించారు. అలాగే, మంచినీళ్ల చెరువులో కోళ్ల వ్యర్థాలు కలుస్తున్నాయని రాయపర్తి పరిరక్షణ కమిటీ గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన తాత్కాలిక చర్యలు చేపట్టాలని కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్‌ను ఆదేశించారు. దీంతో జీపీ సిబ్బంది ట్రాక్టర్‌తో మొరం పోశారు. అనంతరం బోరు మోటార్లకు కేసింగ్‌లు వేయించారు.

'షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి'

కాశీబుగ్గ, సెప్టెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ. రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని వరంగల్ పీఏసీఎస్ రైతులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని ఆరెపల్లిలోని సొసైటీ ఎరువుల గోదాంలో నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని పైడిపల్లి, ఆరెపల్లి, కొత్తపేట, దేశాయిపేట, ఎనుమాముల, మట్టెవాడ పరిధిలోని రైతులు సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు కంకాల సదానందం, డైరెక్టర్లు నేరెళ్ల రాజేందర్, కాడబోయిన భిక్షపతి, కొండ కుమారస్వామ